క్లుప్తంగా

ఘనంగా పల్లకీ సేవ



పల్లకీ సేవ నిర్వహిస్తున్న భజన మండలి భక్తులు

యాలాల: మండలంలోని హాజీపూర్ శివారులోని బాక్వారం ఆంజనేయస్వామి ఆలయంలో జాతర శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు యాలాల నుంచి ఆలయం వరకు పల్లకీ సేవ కార్యక్రమాన్ని ఆలయ భజన మండలి భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామి వారికి అభిషేకం, అన్నదానం, రథోత్సవం నిర్వహించనున్నారు. ఆదివారం సత్యనారాయణస్వామి పూజ, పెరుగు బసంతం తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒంగోనిబాయి శ్రీనివాస్, బిచ్చప్ప, మల్లేషం, రవికుమార్, భజన మండలి భక్తులు పండాల క్రిష్ణ, గజ్జెమల్ల రాజు, రాజేందర్, ప్రభాకర్‌చారి, గాజుల వీరేశం, నర్సిరెడ్డి, బాల్‌రాజ్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బినామీ పేర్లకు హాజరు వేయొద్దు

ఎంపీడీఓ విశ్వప్రసాద్



ఉపాధికూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ విశ్వప్రసాద్

తాండూరు రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు మాత్రమే హాజరు వేయాలని, బినామీలకు వేయొద్దని తాండూరు ఎంపీడీఓ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతమణిపట్నం గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. రైతుల పొలాల్లో చదును పనులతోపాటు కాల్వల పనులు చేపట్టాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో కూలీలు ఉదయం సమయాల్లోనే పనులు చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశాలకు తాగునీరు తప్పకుండా తీసుకెళ్లాలన్నారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా తగిన చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నరోత్తంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివాణిరెడ్డి పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీయాలి

ఎంఈఓ వెంకటయ్య గౌడ్



స్మార్ట్ సిటీ ఎగ్జిబిట్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ, ప్రిన్సిపాల్

తాండూరు టౌన్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేలా విద్యాబోధన ఉండాలని తాండూరు మండలం విద్యాధికారి వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సెయింట్ మార్క్స్ జూబ్లీ హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ మాదాను జోసెఫ్‌తో కలిసి విద్యార్థులు తయారు చేసిన స్మార్ట్ సిటీ, అసెంబ్లీ, కాలుష్యం, పైథాగరస్ సిద్ధాంతం, గుండె పనితీరు, రోబోటిక్స్ తదితర ఎగ్జిబిట్‌లను పరిశీలించారు. ఎగ్జిబిట్‌ల తయారీ విధానం, విద్యార్థుల కృషిని తెలుసుకుని వారిని అభినందించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో నిగూఢంగా ఏదో ఒక సృజనాత్మకత దాగి ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి ఇష్టాలను, వారు ఉత్సుకత చూపే అంశాలపై సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

మిషన్ భగీరథ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అధికారులు

దుద్యాల్: మిషన్ భగీరథ మరమ్మతు పనులను సక్రమంగా చేపట్టాలని క్వాలిటీ కంట్రోల్ అధికారి జయలక్ష్మీ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాన్య నాయక్ తండాలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సౌకర్యంలో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈఈ శ్రీనాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్, గ్రామస్తులు రాహుల్, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంపై దృష్టి

- నర్సరీల్లో విరివిగా మొక్కల పెంపకం
- పెరుగుదలకు గ్రీన్‌షెడ్లు ఏర్పాటు
- 2.94లక్షలు నాటడమే లక్ష్యం



దౌల్తాబాద్‌లో ఏర్పాటు చేసిన నర్సరీ

దౌల్తాబాద్: ప్రభుత్వం ఏటా వన మహోత్సవం నిర్వహిస్తోంది. పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తుంది. వన మహోత్సవంలో నాటే మొక్కలను ప్రతీ గ్రామంలోని నర్సరీల్లో పెంచుతున్నారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో నర్సరీలు ఏర్పాటు చేశారు. అందులో మొక్కలు పెంచడంపైనే దృష్టి సారించారు. ప్రతిరోజు సిబ్బంది మొక్కలకు నీటిని పట్టిస్తున్నారు. ఎండా, వేడిమికి మొక్కలు వాడిపోకుండా నర్సరీల్లో గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేశారు. రోజువారీగా అధికారులు వీటికి సంబంధించిన పనులు ముమ్మరం చేశారు.

ప్రతీ నర్సరీలో 8వేల నుంచి 10వేల వరకు..

ఈ సారి మండలంలో సుమారు 2.94లక్షల మొక్కలు నాటాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి నర్సరీలో 8వేల నుంచి 10వేల మొక్కలు పెంచేలా ఏర్పాటు చేస్తున్నారు. ఈ మొక్కలు నాటేందుకు స్థలాల ఎంపిక కూడా జరిగింది. వర్షాలు కురవగానే మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారు. దీని కోసం అధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీఓ, ఎంపీ ఈజీఎస్ అధికారులు వేర్వేరుగా పంచాయతీ సిబ్బందితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అవసరమైన సూచనలు చేస్తున్నారు.

గ్రీన్‌షెడ్లతో మొక్కల పరిరక్షణ



ఉపాధి హామీలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాము. ఇప్పటికే ఎంపిక చేసిన నర్సరీల్లో పనులు నిర్వహిస్తున్నాం. ప్రతీ నర్సరీలో గ్రీన్‌షెడ్లు ఏర్పాటు చేసి మొక్కలను పరిరక్షిస్తున్నాం.

– అంజిలయ్య, ఏపీఓ, దౌల్తాబాద్

పరీక్ష పత్రాల మూల్యాంకనం తప్పనిసరి

మండల విద్యాధికారి గోపాల్



విద్యార్థులకు ఫజిల్ గేమ్ బాక్సులను అందజేస్తున్న గోపాల్

పరిగి: విద్యార్థులు వ్రాసిన పరీక్ష పత్రాలను తప్పనిసరిగా మూల్యాంకనం చేయాలని మండల విద్యాధికారి గోపాల్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని నజీరాబాద్‌తండా, రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందరర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జవాబు పత్రాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. పరీక్షలు పూర్తయిన వెంటనే విద్యార్థులకు ప్రొగ్రెస్ రిపోర్టులు అందజేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నజీరాబాద్‌తండా ప్రాథమిక పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ అధ్వర్యంలో విద్యార్థులకు ఏమోజిస్ ఫజిల్ గేమ్ బాక్స్, టీఎల్ఎంలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నేతలు

పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

కుల్కచర్ల: పుట్టపహాడ్ గ్రామంలో శనివారం నిర్వహించనున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కుల్కచర్ల మండల అంబేడ్కర్ సంఘాల అధ్యక్షుడు భరత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామ పంచాయతీలోని ప్రధాన చౌరస్తాలో సాయంత్రం 4గంటలకు అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండురు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత రాంచంద్రయ్య, అంబేడ్కర్ సంఘాల నాయకులు పెద్ద నర్సింలు, లక్ష్మయ్య, కొమ్ము శ్రీనివాస్, రాము, బాలకృష్ణ, భాను, రఘు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి



అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న అందెబాబయ్య, నాయకులు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య

షాద్‌నగర్: కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల అమలుతీరుపై ఈ నెల 11, 12, 13న 'గావ్ చలో–బస్తీ చలో'కార్యక్రమానికి బీజేపీ పిలుపునిచ్చింది. పార్టీ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం, రేషన్‌షాపు, బ్యాంకు, గ్రామ పంచాయతీ కార్యాలయం, ముద్ర యోజన, కిసాన్ సమ్మాన్ లబ్ధిదారులను, రైతులను స్వయం ఉపాధి యువకులు, మహిళలను కలుసుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. అనంతరం అందెబాబయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రేషన్‌షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టిస్తోందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, కార్యక్రమాలు సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. కేంద్రం అందజేస్తున్న నిధులతో చేపడుతున్న కార్యక్రమాలను తామే చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్‌గుప్తా, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, నాయకులు ప్రశాంత్, వినోద్, అంజయ్యగౌడ్, బాబు, ఆనంద్, శివకుమార్, మహేష్, రవి, శ్రీకాంత్, వినోద్, శివ, రామకృష్ణ, పవన్‌కళ్యాణ్, ప్రశాంత్, సుమన్, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఉపాధి పనుల పరిశీలన

దౌల్తాబాద్: మండలంలోని యాంకి గ్రామంలో శుక్రవారం ఉపాధి పనులను ఏపీఓ అంజిలయ్య, టీఏ వెంకటేశ్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు మంజూరయ్యే వేతనంపై అవగాహన కల్పించారు. కొలతల ప్రకారం రోజుకు రూ.307లు ఇస్తున్నారన్నారు. కూలీలు ఉదయం సాయంత్రం వేళల్లో పనిచేయాలని తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తామన్నారు.

నేడు పెద్దేముల్‌లో ఎమ్మెల్యే పర్యటన

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలంలో శనివారం పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సిబ్బంది శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు తట్టిపల్లి, ఓమ్లా నాయక్ తండా, జయరాం తండా, రచ్చకట్ట తండాల్లో పర్యటన ఉంటుందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని టేకుల్‌కోడ్ 33కెవి లైన్ మరమ్మతులు, సబ్‌స్టేషన్ మెయింటెన్స్ కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రవీణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టేకుల్‌కోడ్, అన్నారం, రుద్రారం, పాటిమీదిపల్లి, నాగారం, ధర్మాపూర్, బోనమ్మతండా, బోయపల్లితండాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన తెలిపారు.

ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన

కుల్కచర్ల: ప్రయాణికుల భద్రతకు యాప్‌ను రూపొందించినట్లు డాడీస్ రోడ్డు సంస్థ ప్రతినిధులు శ్రీశైలం, కార్తీక్, నాగేష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డాడీస్ రోడ్డు స్టిక్కర్ల వల్ల యాక్సిడెంట్ అలర్ట్, దగ్గరలోని బ్లడ్ బ్యాంక్ వివరాలు, ప్రయాణిస్తున్న ప్రాంతం లొకేషన్ వివరాలను మన సన్నిహితులకు తెలిపే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మధుకర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

పూడూరు: రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ చేపట్టిన జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని చీలాపూర్, గొంగుపల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల కోసం గాంధీ, అంబేడ్కర్ లాంటి మహనీయుల కృషి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేందర్, డీసీసీ కార్యదర్శులు పెంటయ్య, అజీంపటేల్, శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, కంకల్ వీరేశం, నాయకులు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

కుల్కచర్ల: కార్యకర్తలకు అండగా ఉంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కులకచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన నర్సయ్య అనారోగ్య సమస్యతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి బాధిత కుటుంబీకుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇబ్బందికర పరిస్థితులలో అధైర్యపడకుండ ముందుకుసాగాలన్నారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు నర్సింలు రూ.3వేలు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రొయ్యల ఆంజనేయులు, నర్సింలు, నందు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కుట్రను తిప్పికొట్టాలి



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

కుల్కచర్ల: రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్న బీజేపీ కుట్రను తిప్పికొట్టాలని చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లాటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండలం వీరాపూర్ గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలో సూచించిన పేదల హక్కులు, స్వేచ్ఛను బీజేపీ రద్దు చేయాలన్న సంకల్పంతో రాజ్యాంగాన్ని మార్చే ఆలోచన చేస్తుందన్నారు. బీజేపీ కుట్రపూరిత విధానాన్ని అడ్డుకునేందుకు బహుజనులందరూ ముందుకు రావాలన్నారు. దడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షులు రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, స్థానిక నాయకులు సత్యం, రాములు, దశరథం, యాదయ్య, మధురెడ్డి, హబీబ్, నర్సింలు, సంపత్ రెడ్డి, శరత్‌కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీబీపై భయం వద్దు



టీబీ హెల్త్ క్యాంపులో అధికారులు, గ్రామస్తులు

కుల్కచర్ల: క్షయ వ్యాధికి భయపడొద్దని టీబీ హెల్త్ విజిటర్ రాజు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో టీబీ స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేసి 30మంది వద్ద శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దగ్గిన సందర్భంలో రక్తం పడటం, అతిగా ఆయాసం రావడం, సాయంత్రం సమయంలో జ్వరం రావడం వంటి లక్షణాలు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీబీ సోకితే సరైన వైద్యచికిత్సతో నయం చేయొచ్చన్నారు. వైద్య చికిత్స తీసుకునే సమయంలో వైద్యంకోసం ఆర్థిక సహకారం అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జంగమ్మ, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ కీలకం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



పూర్వ విద్యార్థులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

కొడంగల్ రూరల్: విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, విద్యార్థులు లక్ష్యం దిశగా చదువుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యతోపాటు వివిధ నైపుణ్యాలు పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యం, స్థితిగతులపై అవగాహన కల్పిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు సహకరించాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సలహాలు, సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానమ్, అధ్యాపక సిబ్బంది టి.రాంబాబు, కె.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

పట్టణశివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని కుంటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రత్యేక అతిథిగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకూరి మధుకర్ హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం పూర్వ విద్యార్థుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.శివానందగౌడ్, ఉపాధ్యక్షుడిగా శ్వేత, ప్రధాన కార్యదర్శిగా టి.రమేశ్, సంయుక్త కార్యదర్శిగా నజీర్, కోశాధికారిగా కె.మహేష్‌కుమార్, ఈసీ మెంబర్లుగా డి.నరేష్, హనుమంతు, కె.రాజు, హరీష్, సువర్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానమ్, అధ్యాపక సిబ్బంది వి.శ్రీధర్‌బాబు, టి.రాంబాబు, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



అనంతగిరి: వీడీడీఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



కొడంగల్ రూరల్: పెద్ద నందిగామలో నివాళులర్పిస్తున్న దళిత బహుజన శ్రామిక యూనియన్ నాయకులు

పూలే ఆశయ సాధనకు కృషి

బహుజన పితామహుడు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శుక్రవారం పలు సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బహుజన రాజ్య స్థాపన కోసం యువతీ, యువకులు ముందుకు రావాలన్నారు.



తాండూరు టౌన్: బీఎస్పీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ తదితరులు



కొడంగల్‌లో..



పరిగి: జ్యోతిరావుపూలే జయంతిలో ప్రజా సంఘాల నాయకులు



నవాబుపేట: నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



యాలాల: నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తదితరులు



పూడూరు: అంగడిచిట్టంపల్లిలో పూలె విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బంట్వారం: బార్వాద్‌లో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కుల్కచర్ల: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



దుద్యాల్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు